# :: " సుందరకాండ పఠనం " - శ్రీ త్యాగరాజ స్వామి వారి దివ్యనామ కీర్తన :: (28.02.2021)

01. పల్లవి : రామ రామ నీ వారము కామా రామా సీతా ।
రామ రామ సాధుజన ప్రేమ రారా ॥ ॥ రామ ॥

02. చరణం : మెఱుఁగు చేలము గట్టుకో మెల్లగా రా రామా ।
కఱకు బంగారు సొమ్ములు కదల రారా ॥ ॥ రామ ॥

03. చరణం : వరమైనట్టి భక్తాభీష్ట వరద రారా రామ ॥
మఱుఁగు జేసి కొనేదట్టి మహిమ రారా ॥ ॥ రామ ॥

04. చరణం : మెండైన కోదండ కాంతి మెరయ రారా రామా - కనుల ।
పండువగ నుండు ఉద్దండ రారా ॥ ॥ రామ ॥

05. చరణం : చిరునవ్వుగల మోము జూప రారా రామ ।
కరుణతో నన్నెల్లప్పుడు గావ రారా ॥ ॥ రామ ॥

06. చరణం : కందర్ప సుందరానంద కంద రారా రామా ।
వందనము జేసెద గోవింద రారా ॥ ॥ రామ ॥

07. చరణం : ఆద్యంత రహిత వేద వేద్యా రారా - భవ ।
వైద్య నే నీ వాడనైతి వేగ రారా ॥ ॥ రామ ॥

08. చరణం : సుప్రసన్న సత్యరూప సుగుణ రారా రామ ।
అప్రమేయ త్యాగరాజు నేల రారా ॥ ॥ రామ ॥

\- - -